క్లుప్తంగా

ఆశాజనకంగా పసుపు దిగుబడులు

మైదుకూరు : ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేసిన పసుపులో ఈ ఏడాది దిగుబడులు ఆశాజనకంగా ఉంటాయని మైదుకూరు మండల వనిపెంట కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి, శాస్త్రవేత్త డాక్టర్ ఎం.బాలకృష్ణ అన్నారు. క్షేత్ర దినోత్సవంలో భాగంగా మండలంలోని ఆదిరెడ్డిపల్లెకు చెందిన ఓబయ్య అనే రైతు సాగు చేసిన పసుపు పంట దిగుబడులను కేవీకే శాస్త్రవేత్తలు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పసుపు సాగులో అవసరమైన సూక్ష్మ పోషకాలు, వేప, ఆముదపు చెక్కలను అందివ్వడం వల్ల పసుపు కొమ్ములు బాగా ఊరాయని పేర్కొన్నారు. దుంపకుళ్లు కూడా గణనీయంగా తగ్గిందని అన్నారు. రైతులు భూసార పరీక్షలు చేయించి దానికి అనుగుణంగా పంటలకు ఎరువులను వినియోగించాలని తెలిపారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు శ్రీవిద్యారాణి, కాంతిశ్రీ, అభ్యుదయ రైతు రామానందరెడ్డి, ఉద్యాన కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా గ్రామోత్సవం

పోరుమామిళ్ల : పట్టణంలోని పంచాయతీ కార్యాలయం వద్ద నిర్మించిన నూతన ఆలయంలో బుధవారం శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ జరుగనుంది. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం స్వామి విగ్రహంతో పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గాజులపల్లె శ్రీనివాసులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. మంగళవారం ఉదయం యంత్రాభిషేకం, విగ్రహానికి పంచామృతాభిషేకం, వేదపారాయణం, గణపతి, నవగ్రహ, వాస్తు, రుద్ర స్వాహాకార హోమం, దీక్షా హోమం నిర్వహించారు. సాయంత్రం ప్రతిష్ఠా మూర్తుల గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు.

25న సీపీఎం సదస్సు జయప్రదం చేయండి

ప్రొద్దుటూరు : కడప ప్రెస్‌క్లబ్‌లో ఈ నెల 25న సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించే సదస్సు కరపత్రాలను స్థానిక సీపీఎం కార్యాలయంలో మంగళవారం సీపీఎం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలో బీజేపీ రెండోసారి అధికారం చేపట్టి ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటు వారికి కారుచౌకగా అప్పగించిందని విమర్శించారు. మూడో సారి మతాన్ని అడ్డుపెట్టుకుని అధికారంలోకి రావాలని చూస్తోందన్నారు. ఈనెల 25న కడప ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించే సీపీఎం సదస్సులో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యుడు జి.పక్కీరయ్య, నాయకులు ఓబయ్య, లక్ష్మీనారాయణ, బాషా తదితరులు పాల్గొన్నారు.

గరుడ వాహనంపై ఆదిచెన్నకేశవస్వామి

బద్వేలు అర్బన్ : మున్సిపాలిటీ పరిధిలోని చెన్నంపల్లె గ్రామంలో గల శ్రీదేవి, భూదేవి సమేత ఆది చెన్నకేశవస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారు గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు ఆలయ కమిటీ సభ్యులు వేదపండితులచే పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో వారితో ప్రత్యేక పూజలు చేయించి తీర్థప్రసాదాలు పంపిణీ చేసి సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుత్తాశ్రీ రాములు, వైస్‌చైర్మన్ సుబ్బారెడ్డి, ఆయా కార్పొరేషన్ల డైరెక్టర్లు, సుందర్‌రామిరెడ్డి, కేశవ రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఇన్‌చార్జిలు, ఆలయ ట్రస్టుబోర్డు సభ్యులు పాల్గొన్నారు.

కనుల పండువగా కల్యాణోత్సవం

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక రామేశ్వరంలోని శ్రీముక్తిరామ లింగేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం సైకత లింగానికి, రాజరాజేశ్వరి అమ్మవారికి, చండీమాతకు, ఆదిశంకరాచార్యులు ప్రతిష్ఠించిన శ్రీచక్రానికి విశేష అభిషేకాలు, అర్చనలు చేసి ప్రత్యేకంగా పూలతో అలంకరించారు. లోకకళ్యాణార్థం గణపతి, నవగ్రహ, రుద్ర, శాంతిహోమాలు, జప పారాయణలు వేదపండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. గంగారాజరాజేశ్వరి సమేత ముక్తిరామలింగేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను సుందరంగా అలంకరించి కళ్యాణ వేదిక పై ఆశీనులను చేశారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ముత్యాల తలంబ్రాలతో వైభవోపేతంగా కల్యాణోత్సవాన్ని జరిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాజారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నివాళి

కలసపాడు : మండలంలోని సిద్ధమూర్తిపల్లె గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు పాలకొలను దశరథరామిరెడ్డి (65) సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ యువ నాయకులు దేవసానిఆదిత్యరెడ్డి, నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డిలు వేరువేరుగా మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అంకనగురివిరెడ్డి, సూదారామకృష్ణారెడ్డి, సుదర్శన్, దేవసాని శ్రీనివాసులరెడ్డి, బోడెద్దుల బాలఅంకిరెడ్డి, షేక్ నాగూర్‌షరీఫ్, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి జగనన్నను

మరోసారి గెలిపించండి



కండువా వేసి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, తిరుపాల్‌రెడ్డి

ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

దువ్వూరు: ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తూ.. అహర్నిశలు ప్రజల అభివృద్ధి కోసం పాటుపడే జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కోరారు. మంగళవారం దువ్వూరు, మాచనపల్లె గ్రామాల్లో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, రాష్ట్ర వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డిలతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దువ్వూరు, మాచనపల్లె గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ధిని ప్రజలకు వివరిస్తూ ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి శెట్టిపల్లె రఘురామిరెడ్డిలకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేశామన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించామన్నారు. సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించామని, గ్రామాల్లోనే సచివాలయాలు, ఆర్‌బీకేలు, విలేజ్ హెల్త్‌క్లినిక్‌లను నిర్మించి నాణ్యమైన వైద్య సేవలు ప్రజలకు అందించామని వివరించారు. అమ్మ ఒడి, విద్యాదీవెన, వైఎస్సార్ ఆసరా, చేయూత లాంటి పథకాల ద్వారా మహిళల ఖాతాల్లో నేరుగా డబ్బు జమ చేశామన్నారు. ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేశామని చెప్పారు. నాడు–నేడు ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. రైతు భరోసా ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి రూ.13,500 సాయం అందించామన్నారు. వైద్య వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చి ఆరోగ్యశ్రీ పరిమితిని దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.25 లక్షలకు పెంచి పేదల ఆరోగ్యానికి భరోసా కల్పించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని ప్రశంసించారు. వలంటీర్ల సేవలు చంద్రబాబు చూసి ఓర్వలేక ప్రతి నెల ఒకటో తేదీన అవ్వాతాతలకు పింఛన్ అందకుండా అడ్డుకున్నారని విమర్శించారు. పింఛన్‌దారులు సచివాలయం వద్దకు వెళ్లి పింఛన్ తీసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రతిపక్షాల మాటలు విని ప్రజలు మోసపోకూడదని, మీకు, మీ కుటుంబానికి ఎవరు న్యాయం చేశారో వారికే ఓటు వేయాలని కోరారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

దువ్వూరు గ్రామంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి 30 కుటుంబాలు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ చిరాకి బాషా, దువ్వూరు ఉపసర్పంచ్ కొట్టె మురళి ఆధ్వర్యంలో ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘురామిరెడ్డి సమక్షంలో చేరారు. దువ్వూరుకు చెందిన ఏకోపల్లె అబ్దుల్ ఖాదర్, చింతలపల్లె శ్రీనివాసులు ఆధ్వర్యంలో 30 కుటుంబాల వారికి ఎంపీ, ఎమ్మెల్యే కండువాలు వేసి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యాన శాఖ సలహాదారు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, చాపాడు ఎంపీపీ లక్షుమయ్య, జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ మదీనా దస్తగిరి, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ కె.ఓబుళకొండారెడ్డి, జెడ్పీటీసీ మేరువ కృష్ణయ్య, మండల సచివాలయాల కన్వీనర్ ఇ.శంకర్‌రెడ్డి, మైదుకూరు మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఓబుళరెడ్డి, మాజీ ఎంపీపీలు ఇరగంరెడ్డి విజయగోపాల్‌రెడ్డి, జెర్రి నడిపి ఓబయ్య యాదవ్, దువ్వూరు సర్పంచ్ చెంద్రాయుడు, ఉపసర్పంచ్ కొట్టె మురళి, ఎంపీటీసీ రఘు, నాయకులు గోపిరెడ్డి బాబు, శ్రీనివాసులరెడ్డి, బొంతపల్లె సుబ్బారెడ్డి, జెర్రి హరికృష్ణ, కోగటం వీరారెడ్డి, సయ్యద్ అతావుల్లా, కుంపటి ఖాజాపీర్, పీవీ రమణయ్య నాయుడు, పుల్లగూర రామకృష్ణ, సంగన హరినాథరెడ్డి, చిరాకి గౌస్ బాషా, సుదర్శన్‌రెడ్డి, వీరమోహన్, మిద్దె రసూల్ గౌస్, యనమల రవీంద్రారెడ్డి, మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎం చేద్దాం



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

మైదుకూరు: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వాన్ని నడిపిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. మైదుకూరు మున్సిపాలిటీలోని లింగాలదిన్నెలో మంగళవారం రాత్రి బీసీ కమ్యూనిటీకి చెందిన 100 కుటుంబాల వారు టీడీపీ నుంచి ఎమ్మెల్యే రఘురామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. చేరిన వారిలో గ్రామానికి చెందిన చాగలమర్రి పెద్ద సిద్ధయ్య, చాగలమర్రి సిద్దయ్య, చాగలమర్రి హుస్సేనయ్య, చాగలమర్రి సిద్ధు, చాగలమర్రి నడిపి సిద్ధయ్య, వీరన్న, వీరయ్య, నడిపి సిద్ధయ్య, గురివిరెడ్డి, పాపయ్య, సిద్ధయ్య, బుజుగు సిద్ధయ్య, అంగడి సిద్దయ్య, నాగమ్మ, హుస్సేనమ్మ, రమాదేవి, దస్తగిరమ్మ, మస్తానమ్మ, భారతి, సుభాన్‌బీ, చంద్రమ్మ, వీరమ్మ, శిరీస, రాజీ, రేణుక తదితరులు ఉన్నారు. వారికి ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పార్టీ కండువాలు వేసి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మే 13వ తేదీన ఫ్యాన్ గుర్తుపై ఎంపీకి, ఎమ్మెల్యేకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ మదీనా దస్తగిరి, సింగిల్ విండో చైర్మన్ మూలే సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మహబూబ్ షరీఫ్, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కేపీ లింగన్న, భరత్ కుమార్‌రెడ్డి, ఏపీ సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ చొక్కం రమేష్, చాపాడు ఎంపీపీ లక్ష్మయ్య, మైనారిటీ నాయకులు ట్రాక్టర్ గౌస్, నాయబ్ రసూల్, గౌస్, ఇర్షాద్, గౌస్ లాజం, గౌస్ పీర్, లింగాలదిన్నె చంద్ర, మామిళ్లపల్లె దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పాలన



బోయినపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి



బంకపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ

ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి

బద్వేలు అర్బన్: అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందించారని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని కొంగలవీడు పంచాయతీలో గల బోయినపల్లె గ్రామంలో ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం చేసిన మేలును వివరిస్తూ ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధలకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా గడప గడపకు సంక్షేమ ఫలాలను అందిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని కోరారు. 2014 ఎన్నికల్లో మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు తన ఐదేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని అన్నారు. రైతులు, పొదుపు మహిళలకు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి వారిని నిలువునా మోసం చేశారని గుర్తుచేశారు. చంద్రబాబు మోసాలను తెలుసుకున్న ప్రజలు 2019 ఎన్నికల్లో వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలిచారని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తూ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్ర సృష్టించారని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి, జెడ్పీటీసీ చిన్నపోలిరెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, మండల కన్వీనర్ మల్లేశ్వర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బీరంశశిధర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచ్ క్రిష్టారెడ్డి, నాయకులు రవీంద్రారెడ్డి, బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చిన ప్రభుత్వం మాదే

గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 33వ వార్డులోని గాండ్లవీధి, యాదవనగర్, బంకపాలెంలలో ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు వివరిస్తూ ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవినీతి రహిత సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో కుడా చైర్మన్ గురుమోహన్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఇన్‌చార్జిలు శ్రీనివాస్‌యాదవ్, అనిల్‌కుమార్‌రాజు, బిజ్జంరమణ, తుమ్మిశెట్టి వెంకటసుబ్బయ్య, ఆవులశ్రీను, రమణారెడ్డి, మౌలాలి, వరలక్ష్మి, ముంతాజ్, ఆడిటర్ శివ, గోగులప్రసాద్, నరసింహ, రాజమోహన్, ఓబులేసు, శివ, యువజన విభాగం నాయకులు సునీల్, రాకేష్ యాదవ్, బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయండి



ప్రచారంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డికి పూలమాల వేస్తున్న వార్డు ప్రజలు

ప్రొద్దుటూరు: ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద రెడ్డి కోరారు. మున్సిపాలిటీలోని 28వ వార్డులో మంగళవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి, మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, వార్డు కౌన్సిలర్ పాతకోట మునివంశీధర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటా తిరిగి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. జగనన్న ప్రభుత్వంలో వార్డును ఎంతో అభివృద్ధి చేశామని, సిమెంటు రోడ్లు, కాలువలతో పాటు పార్కును నిర్మించామన్నారు. ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్న తమను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, కౌన్సిలర్లు భూమిరెడ్డి శంశీధర్ రెడ్డి, కమాల్, కోఆప్షన్ సభ్యుడు మల్లికార్జున ప్రసాద్‌తోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆదరించండి



కాశినాయన : ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆదిత్యరెడ్డి



మైదుకూరు : ఇంటింటి ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


కాశినాయన: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధలను ఆదరించి, మళ్లీ గెలిపించుకోవాలని వైఎస్సార్‌సీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని అక్కంపేట, కొట్టాలపల్లె గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, హుస్సేన్‌రెడ్డి, రమణారెడ్డి, శేషయ్య, బాలయ్య, కొండయ్య, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

మైదుకూరు: పట్టణంలో 9వ వార్డులో మంగళవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మహబూబ్ షరీఫ్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కేపీ లింగన్న, భరత్ కుమార్‌రెడ్డి, కౌన్సిలర్ వెంకటసుబ్బన్న తదితరులు వార్డులోని ఇంటింటికి తిరిగారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ అవినాష్‌రెడ్డిని ఎంపీగా, శెట్టిపల్లె రఘురామిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఖాదర్, గౌస్, నాయబ్ రసూల్, వీరభద్రుడు, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

అట్లూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధ, ఎంపీ అభ్యర్థి వైఎస్‌అవినాష్‌రెడ్డిలను మళ్లీ గెలిపించాలని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. మంగళవారం మండల పరిధిలోని మాడపూరు పంచాయతీ పరిధిలోని కోనరాజుపల్లె, ఎస్సీకాలనీ, బీసీకాలనీ, పుల్లారెడ్డినగర్, సూరాయపల్లె గ్రామాల్లో స్థానిక సర్పంచ్ సగిలిశ్యామలమ్మ, ఈశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డిల ఆధ్వర్యంలో ప్రచారం జోరుగా సాగింది. కార్యక్రమంలో మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ముడమాల బాలమునిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి అందూరిరామకృష్ణారెడ్డి, అటవీశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ రొండామల్లికార్జునరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ మన్నెం మల్లికార్జునరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు బోవిళ్ళచిన్నసూరారెడ్డి, పొన్నవోలు బ్రహ్మానందరెడ్డి, సిద్ధవటం పెంచల్‌రెడ్డి, బోవిళ్ళరాజారెడ్డి, జె.గంగిరెడ్డి, మన్నెంగంగిరెడ్డి, మాజీ డీలర్ సుబ్బారెడ్డి, చిన్నమునిరెడ్డి, శ్రీరాములు పాల్గొన్నారు.



అట్లూరు : ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

దరఖాస్తుల ఆహ్వానం

ప్రొద్దుటూరు కల్చరల్: పద్మశాలీయ అభ్యుదయం సంఘం ఆధ్వర్యంలో పద్మశాలీయ విద్యార్థులకు 26వ ప్రతిభా పురస్కారాలను అందించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు వద్ది నరసింహులు తెలిపారు. పద్మశాలీయ కల్యాణ మండపంలో మంగళవారం పురస్కారాలకు సంబంధించిన ఆహ్వాన పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరులో చదువుకుని ఇంటర్ అన్ని గ్రూపుల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు, ఎంసెట్, నీట్, మెడిసిన్, ఇంజినీరింగ్, ఐఐటి, జేఈఈలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందిస్తామన్నారు. అర్హులైన పద్మశాలీయ విద్యార్థులు మే 10వ తేదీ లోపల తమ దరఖాస్తులను పద్మశాలీయ కళ్యాణ మండపంలో అందజేయాలని కోరారు. మరిన్ని వివరాలకు సెల్ నంబర్ 9440074989, 9290571411లను సంప్రదించాలని కోరారు. సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నా చంద్రబాబు, వైస్ ప్రెసిడెంట్‌లు నందం లక్ష్మణకుమార్, జలదుర్గం మునిస్వామి, కార్యదర్శి ఆనంద్, ట్రెజరర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పురస్కారాలు

గోపవరం: ఈ ఏడాది సీనియర్ ఇంటర్మీడియెట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు బద్వేలులోని శ్రీభాగ్యలక్ష్మీ ఫౌండేషన్ ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి జి.వి.మనోజ్‌కుమార్‌లు తెలిపారు. గత 22 ఏళ్ళుగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులను అందజేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. నగదుతో పాటు మెడల్, జ్ఞాపిక, ప్రశంసాపత్రాలను విద్యార్థులకు అందించనున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు పాస్‌పోర్ట్ సైజు ఫొటో, మార్కుల జాబితా, చిరునామా తెలియజేయాలన్నారు. మరిన్ని వివరాల కోసం 9440710399ను సంప్రదించాలన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు



ప్రొద్దుటూరు : వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి



బద్వేలు అర్బన్ : వైఎస్సార్‌సీపీలో చేరిన కుటుంబాలతో విశ్వనాథరెడ్డి

ప్రొద్దుటూరు: టీడీపీ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి మంగళవారం భారీగా చేరికలు జరిగాయి. ప్రొద్దుటూరు మండల పరిధిలోని కొత్తపల్లె గ్రామ పంచాయతీ వివేకానంద కాలనీకి చెందిన 100 కుటుంబాలు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. టీడీపీ నుంచి సుబ్బరాయుడు, ప్రవీణ్ ఆధ్వర్యంలో వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు వేసి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎంవీ రమణారెడ్డి తనయుడు మల్లెల మురళీధర్‌రెడ్డి, రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారుపు మునిరెడ్డి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక: స్థానిక సంజీవనగర్, స్వరాజ్య నగర్ పరిధిలోని 30 టీడీపీ కుటుంబాలు మంగళవారం మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. టీడీపీ నాయకుడు పి.చిన్న చెన్నయ్య ఆధ్వర్యంలో ముత్యాలమ్మ, చెన్నమ్మ, కుళ్లాయప్ప, చరణ్, నరసింహ, సురేష్, చిన్న హుస్సేన్, నూరి, చిన్న రంగనాయకులు తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గుర్రం లావణ్య ప్రకాష్, జిలాన్, సత్యం, వైఎస్సార్‌సీపీ నాయకులు స్నూకర్ భాస్కర్ పాల్గొన్నారు.

టీడీపీని వీడిన 20 కుటుంబాలు

బద్వేలు అర్బన్ : మున్సిపాలిటీ పరిధిలోని 19, 22 వార్డుల్లో జమ్మనవేణుగోపాల్‌రెడ్డి, మన్నెంమధుసూదన్‌రెడ్డి, గోనుగుంట్లవెంకటసుబ్బారెడ్డిల ఆధ్వర్యంలో టీడీపీకి చెందిన బోవిళ్ళగోపాల్‌రెడ్డి, మధు, రాజారెడ్డిలతోపాటు 20 కుటుంబాలు మంగళవారం నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరువిశ్వనాథరెడ్డి సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. స్థానిక శివరామకృష్ణనగర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన కుటుంబాలకు అదనపు సమన్వయకర్త కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మల్లేష్‌రెడ్డి, యల్లారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వెంకటస్వామి, వీరారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, వంకెలరామసుబ్బారెడ్డిలతోపాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

కాశినాయన: పేదల సంక్షేమం, అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ బద్వేలు నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని చెన్నవరం, కొండపేట, బాలరాజుపల్లె గ్రామాల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి వైఎస్‌అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధలను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రామకృష్ణారెడ్డి, మాబు, రామసుబ్బారెడ్డి, బాలయ్య, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీలోకి బండి భాస్కర్‌రెడ్డి



బండి భాస్కర్‌రెడ్డి నివాసంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నేతలు రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి, పోరెడ్డి నరసింహారెడ్డి

ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి విజయభాస్కర్‌రెడ్డి అలియాస్ బండి భాస్కర్‌రెడ్డి బుధవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం ఆయన పని చేశారు. ఇటీవల టీడీపీ ఇన్‌చార్జి జీవీ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి వర్గంలో ఉన్నారు. పరిస్థితులు అనుకూలించని కారణంగా పార్టీలో తనకు సరైన గుర్తింపు లేదనే భావనతో ఆయన పార్టీ వీడేందుకు సిద్ధమయ్యారు. బండి విజయభాస్కర్‌రెడ్డి చేరికతో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం మరింత పెరుగుతుంది. మంగళవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సోదరుడు కిరణ్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, నాగేశ్వరరెడ్డి బండి భాస్కర్‌రెడ్డి నివాసానికి వెళ్లి చర్చించి ముహూర్తం ఖరారు చేశారు. బండి భాస్కర్‌రెడ్డితోపాటు సర్పంచ్ మధుసూదన్, వారి వర్గీయులంతా బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరనున్నారు.

వైఎస్సార్‌సీపీలోకి పెరుగుతున్న వలసలు

ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయి. రాజుపాళెం మాజీ ఎంపీపీ మెట్టుపల్లి ప్రభాకర్‌రెడ్డి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో గత నెల 27న వైఎస్సార్‌సీపీలో చేరారు. అలాగే రాజుపాళెం మండల టీడీపీ కన్వీనర్, మాజీ సర్పంచ్ టంగుటూరు విశ్వనాథరెడ్డి, న్యాయవాది రాజుపాళెం ఎం.చంద్రశేఖర్‌రెడ్డి పార్టీలో చేరడంతో ఆ మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం మరింత పెరిగింది. అలాగే ప్రొద్దుటూరు మండలానికి సంబంధించి కొత్తపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యదర్శి వేంపల్లి సురేంద్రనాథ్‌రెడ్డితోపాటు పెద్ద సంఖ్యలో వైఎస్సార్‌సీపీలో చేరారు. మరో ఒకరిద్దరు ముఖ్య నేతలు ఒకటి రెండు రోజుల్లో వైఎస్సార్‌సీపీలో చేరనున్నారు.

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ట వేడుకలు

చాపాడు:మండల పరిధిలోని ద్వారకానగరం గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయం వద్ద బుధవారం నుంచి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు నిర్వహించనున్నారు. మూడు రోజుల పాటు సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీరామచంద్ర, పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు జరుపనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం గణపతి పూజతో ప్రతిష్ఠ వేడుకలు మొదలు కానున్నాయి. గురువారం యంత్రాభిషేకం, ప్రధాన హోమం, గ్రామోత్సవం జరుపనున్నారు. శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇదే రోజు సీతారాముల కల్యాణ వేడుకలు వైభవంగా చేపట్టనున్నారు. ఇదే క్రమంలో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి సేద్యపు ఎద్దులకు బండలాగుడు పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీలలో గెలుపొందిన ఎద్దుల యజమానులకు బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

